ప్రజాశక్తి

శనివారం 1 ఏప్రిల్ 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ఫలించిన పోరాటం

- 71 మందిని తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు ఎయిమ్స్ హామీ
- దీక్షలను విరమించిన సెక్యూరిటీ గార్డులు



దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-మంగళగిరి

ఎయిమ్స్‌లో తొలగింపునకు గురైన 71 మంది సెక్యూరిటీ గార్డులను తిరిగి పనిలోకి తీసుకోవాలని కోరుతూ ఎయిమ్స్ గేటు వద్ద ఐదు రోజులపాటు చేసిన దీక్షలు ఫలించాయి. సెక్యూరిటీగార్డులను నెలరోజుల్లో విధుల్లోకి తీసుకుంటామని ఎయిమ్స్ యాజమాన్యం హామీ ఇవ్వడంతో వారు దీక్షలను శుక్రవారం సాయంత్రం విరమించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెక్యూరిటీ గార్డ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శేఖర్‌బాబు, కె.రమేష్‌బాబు, స్థానిక అసోసియేషన్ నాయకులు, సిఐటియు నాయకుల సమక్షంలో ఎయిమ్స్ యాజమాన్యం హామీ ఇచ్చింది. హామీని నెరవేర్చకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని కె.రమేష్‌బాబు ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్.మధుభాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.వెంకటేశ్వరావు, బి.వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



గుంటూరులో ప్రదర్శన చేస్తున్న వివిధ సంఘాలు, కార్మికులు, నాయకులు

5లో

చలోఢిల్లీని జయప్రదం చేయండి

నాటక రంగానికి పూర్వ వైభవం అవసరం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- యడ్లపాడులో పుచ్చలపల్లి సుందరయ్య 20వ నాటకోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - చిలకలూరిపేట/యడ్లపాడు

అంతరించిపోతున్న నాటక రంగానికి పూర్వవైభవం కల్పించాల్సిన బాధ్యత కవులు, కళాకారులు, అభ్యుదయ వాదులపై ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. పల్నాడు జిల్లా యడ్లపాడులో పుచ్చలపల్లి సుందరయ్య 20వ జాతీయ స్థాయి నాటిక పోటీలు శుక్రవారం సుందరయ్య కళా ప్రాంగణం, ఎం.వి.చౌదరి కళావేదికలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి సిపిఎం సీనియర్ నాయకులు పోపూరి సుబ్బారావు, పురస్కార గ్రహీత తమ్మారెడ్డి భరధ్వాజ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఖమ్మం క్యూర్ హాస్పటల్ ఎమ్‌డి డాక్టర్ పోపూరి రవిమారుతి తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య పురస్కార సభను ముత్తవరపు సురేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పుడు కూడా ఈ నాటకాలను బ్రతికించి నిర్వహిస్తున్నదుకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రజా నాట్యమండలి ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ గత 20 సంవత్సరాలు నాటకపోటీలు నిర్వహించటం గొప్ప విషయమన్నారు. తమ్మారెడ్డి భరద్వాజకు పురస్కారం ఇవ్వటం అభినందనీయంమన్నారు. మరుగున పడిపోతున్నా ఈ కాలంలో తిరిగి కమ్యునిజం గూర్చి మాట్లాడుకునే రోజులు వచ్చాయన్నారు. ఇప్పుడు కారల్‌మార్క్స్ఇజం నడుస్తుందన్నారు.

2లో



సత్కారం oదుకుంటున్న తమ్మారెడ్డి భరద్వాజ



సుందరయ్య చిత్ర పటం వద్ద నివాళు లర్పిస్తున్న వి.శ్రీనివాసరావు తదితరులు



సభలో మాట్లాడుతున్న పాశం రామారావు

రాజధాని అమరావతిని కాపాడుకోవడానికి పోరాటమే మార్గం

నాల్గ మెయిన్‌లో



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (శనివారం సాయంత్రం) : 6.26

సహరీ (ఆదివారం ఉదయం) : 4.46

కార్పొరేషన్ గల్లగల

- ఒకే రోజు రూ.9.89 కోట్ల పన్ను వసూలు
- ఏడాదిలో రూ.114 కోట్లు కలెక్షన్
- స్పందన లేని ప్రభుత్వరంగ సంస్థలు

2లో

యువకుడు దారుణ హత్య

మెయిన్‌లో

'పెరుగుతున్న మోడీ నియంతృత్వం - ప్రజాస్వామ్యానికి ప్రమాదం'పై 3న సభ

హాజరుకానున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బివి.రాఘవులు

ప్రజాశక్తి - విజయవాడ

'పెరుగుతున్న మోడీ నియంతృత్వం - ప్రజాస్వామ్యానికి ప్రమాదం' అంశంపై ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 6 గంటలకు సభ జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ రాఘవయ్య పార్కు సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో జరిగే సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బి.వి.రాఘవులు ప్రసంగిస్తారని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

2లో

కట్టుదిట్టంగా పది తరగతి పరీక్షలు

ఏర్పాట్లు, నిర్వహణపై అధికారులతో పల్నాడు జిల్లా కలెక్టర్ సమీక్ష

2లో

కట్టుదిట్టంగా పదో తరగతి పరీక్షలు

ఏర్పాట్లు, నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - నరసరావుపేట

విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని, అనేక ఉద్యోగాకు పదో తరగతి మార్కును ప్రామాణికంగా తీసుకుంటారని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. 3-18 తేదీల్లో నిర్వహించే 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికరులతో శుక్రవారం సమీక్షించారు. పల్నాడు జిల్లాలో 24354 మంది రెగ్యులర్ అభ్యర్థులు, 1,946 ప్రైవేటు అభ్యర్థులు మొత్తం 26300 మంది పరీక్షలకు హాజరవుతారని, వీరికి 126 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉందని చెప్పారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష ఉంటుందని చెప్పారు. అన్ని కేంద్రాల్లో సీసీటీవీలు అమర్చి మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కేంద్రం వద్దా 144 సెక్షన్ అమలవుతుందని, ఫ్లయింగ్ స్క్వాడ్లను రెవెన్యూ, పోలీస్, విద్య శాఖల ఆధ్వర్యంలో వేయాలని చెప్పారు. స్పాట్ వాల్యుయేషన్ పూర్తయ్యేంత వరకూ స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్ ఉండాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద తాగు నీరు అందుబాటులో ఉంచాలని, వైద్యారోగ్య శాఖ ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. పరీక్ష సమయాల్లో అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి గ్రామం నుండి ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్‌టిసి అధికారులకు సూచించారు. పరీక్ష సమయంలో ఆయా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ షాపులను మూసేయాలని ఆదేశించారు. సమీక్షలో డిఇఒ శామ్యూల్, డిఆర్ఒ వినాయకం, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలి: బిజెపి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి:రాజధానిలో బిజేపి నాయకులపై దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు శుక్రవారం రాత్రి గుంటూరు డిఐజిని కలిశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు వల్లూరి జయ ప్రకాష్ నారాయణ మాట్లాడుతూ మూడు రాజధానులు పేరుతో వైసిపి దాడికి పాల్పడిందన్నారు. ఎంపీ నందిగం సురేష్ ఆధ్వర్యంలో దాడి జరిగిందన్నారు. బిజేపి నాయకులపై వైసిపి గుండాల దాడిని కేంద్రం సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. దాడి సమయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని తెలిపారు. ఈ దాడి చేసినందుకు వైసిపి భారీ మూల్యం చెల్లించుకుంటుందన్నారు. వైసిపి తన గోయ్యి తాను తవ్వుకుంటుందన్నారు. వైసిపి గుండాయిజం, రౌడీయిజాన్ని సహించమన్నారు. రేపటి నుంచి వైసిపి నేతలను అడ్డుకుంటామని, వైసిపి రౌడీయిజాన్ని పూర్తి స్థాయిలో కట్టడి చేస్తామన్నారు. రేపు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ఎదుట నిరసనలు వ్యక్తం చేయనున్నట్టు తెలిపారు.

మాదిగలపై కేసులు ఎత్తివేయండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి:రాష్ట్రంలో ఎమ్మార్పిస్ ఉద్యమంలో నిరసనలు తెలిపిన కార్యకర్తలపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కోరారు. శుక్రవారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట వర్గీకరణ చేయాలని, కేంద్ర ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ నిరాహార దీక్షలు నిర్వహించారు. దీక్షల ముగింపులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తమ హక్కుల కోసం శాంతియుతంగా దర్నాలు, నిరసనలు చేసినప్పుడు కేసులు నమోదు చేశారని అన్నారు. వెంటనే కేసులను ఎత్తివేయాలని ఆయన కోరారు. లేకుంటే మాదిగల ఆగ్రహానికి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

ఉండవల్లి శ్రీదేవికి కృష్ణ మాదిగ మద్దతు

ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి తాము అండగా ఉంటామని మందకృష్ణ మాదిగ తెలిపారు. శ్రీదేవి విషయంలో వైసిపి శృతి మించి తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. టిడిపి నలుగురు ఎమ్మెల్యేలను జగన్ వైసిపిలోకి తీసుకున్నారని కానీ వైసిపి ఎమ్మెల్యేలు వ్యతిరేకంగా ఓటు వేస్తే జిర్ణీంచుకోలేకపోతున్నారని అన్నారు. శ్రీదేవి పై దాడి ఆపకపోతే మాదిగల రాజకీయ ప్రతిఘటన ఎదుర్కొకోక తప్పదన్నారు.

కార్పొరేషన్ గల్లగల

- ఒకే రోజు రూ.9.89 కోట్ల వసూలు
- ఏడాదిలో రూ.114 కోట్లు కలెక్షన్
- స్పందన లేని ప్రభుత్వరంగ సంస్థలు



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆర్థిక సంవత్సరం ముగింపు రోజు కావడంతో ప్రభుత్వం ఇచ్చిన వడ్డీరాయితీని ఉపయోగించుకుని ఆస్తి పన్ను చెల్లింపునకు ప్రజలు ఆసక్తి కనబర్చారు. నగరపాలక సంస్థ చరిత్రలో పన్ను వసూళ్లలో ఎన్నడూ లేని విధంగా శుక్రవారం ఒక్కరోజే రూ. 9.89 కోట్లు వసూలైంది. శుక్రవారం రాత్రి 11 గంటల వరకు నగరంలో క్యాష్ కౌంటర్లు పనిచేశాయి. ఏప్రిల్ ఒకటి నుంచి వడ్డీతో కలిపి పన్నులు చెల్లించాల్సి ఉంటుందని, అందువల్ల మార్చి 31లోగా పన్నుల చెల్లింపునకు ముందుకు రావాలని కమిషనర్ ఇచ్చిన పిలుపునకు చెల్లింపుదారులు స్పందించారు. విశాఖపట్నం కార్పొరేషన్ తరువాత ఒకేరోజు ఎక్కువ మొత్తంలో పన్నులు వసూలు చేసిన కార్పొరేషన్లలో గుంటూరు రెండో స్థానంలో ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తమ సిబ్బంది మార్చి నెల చివరి రోజు తీవ్రంగా కృషి చేసి రికార్డు స్థాయిలో వసూలు చేశారని కమిషనర్ చేకూరి కీర్తి తెలిపారు.

నగరంలో మొత్తం 1.92 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండగా వీరి నుంచి రూ.146.39 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. మార్చి నెల చివరి వరకు రూ.114 కోట్లు వసూలు చేశారు. ఇంకా రూ. 31.57 కోట్ల వరకు వసూలు చేయాల్సి ఉంది. పాత బకాయిలకు సంబంధించి పూర్తిగా చెల్లించిన వారికి వడ్డీని పూర్తిగా తొలగించారు. పూర్తిగా వడ్డీ రాయితీ ఇవ్వడంతో ఎక్కువ మంది చెల్లింపునకు ముందుకు వచ్చారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచి బకాయిలు రూ.31 కోట్ల వరకు ఉంటాయని అధికార వర్గాలు తెలిపాయి. అయితే వీటి చెల్లింపునకు ఆయా శాఖల అధికారులు ఆసక్తి చూపలేదు. కార్పొరేట్ సంస్థలు, బడా నేతలు మాత్రం బకాయిలు చెల్లించకుండా న్యాయస్థానాలను ఆశ్రయించడం, తమ పలుకుబడి ఉపయోగించి వాయిదా వేస్తున్నారు.

కొంతమంది వ్యాపార సంస్థలకు అద్దెకిచ్చి నివాసిత భవనాలకు పన్ను చెల్లింపునకు ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. దీని వల్ల కార్పొరేషన్‌కు భారీగా ఆదాయం గండిపడుతోంది. కార్పొరేట్ సంస్థలకున్న బకాయిలు వసూలుకు రెవెన్యూ అధికారులు వారం రోజులుగా తీవ్ర కసరత్తు చేశారు. నిర్ధారించిన మేరకు పన్నులు చెల్లించకుండా కార్పొరేట్ సంస్థలు తమ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆస్తిపన్నులతో పాటు ఖాళీ స్థలాల పన్నులు, కుళాయి పన్నులు కూడా చెల్లింపులు జరిగాయి. కొన్నేళ్లుగా ఏటా రూ.20 నుంచి రూ.30 కోట్ల వరకు పన్నుల బకాయిలు ఉంటున్నాయి. వీటిపై అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్ష చేయాల్సి ఉంది. పన్ను చెల్లింపుదారులు తమ పలుకుబడితో వాయిదాలు వేయడం, తరువాత న్యాయస్థానం ఆశ్రయించడం, తరువాత రద్దు చేయాని ప్రభుత్వానికి వినతులు సమర్పించడం పరిపాటైంది.



గేయాన్ని ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు



వేదిక ఎదుట న్యాయ నిర్ణేతలు, పాల్గొన్న ప్రేక్షులు

నాటక రంగానికి పూర్వ వైభవం అవసరం

(మొదటి పేజీ తరువాయి)

కమ్యూనిజంపై తీసిన సినిమాలు కూడా బాగా విజయాలు సాధించాయన్నారు. ప్రారంభ సభకు ముందు నాటక రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు, పి.బాలజీ నాయక్ దర్శకత్వం వహించిన చైతన్య కళా స్రవంతి ఉక్కు నగరం విశాఖ వారి ఎస్-11 నాటికను, శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం బోరులంక శ్రీకాకుళం వారి కొత్త పరిమళం నాటికను ప్రదర్శించారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య పురస్కారాన్ని సినీదర్శకులు తమ్మారెడ్డి భరద్వాజకు ప్రదానం చేశారు. భరద్వాజ మాట్లాడుతూ పురస్కారం అందుకున్న తరువాత బరువు పెరిగిందన్నారు. ఇంతటి సంతోషం ఎన్నడూ పొందలేదన్నారు. కొంతలో కొంతైనా కమ్యునిజం తరుపున మంచి ఉంటుందన్నారు. పురస్కార గ్రహీత తమ్మారెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకష్ణ, పిఎన్‌ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనీల్, నాయకులు నూతలపాటి కాళాదాసు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్యాడ్‌లను అందజేస్తున్న జంపని రామారావు

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు అందజేత

ప్రజాశక్తి- పెదనందిపాడు రూరల్

పదో తరగతి విద్యార్థులు మనోధైర్యంతో చదివి పరిక్షలో మంచి ఫలితాలు సాధించాలని విశ్రాంతి ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి ఎన్‌వి ఎస్ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల రాయినున్న 62 మంది విద్యార్థులకు తమ సంఘం తరపున సంఘ అధ్యక్షులు జంపని రామారావు పరీక్ష ప్యాడులను అందజేశారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్ లక్ష్మీ దుర్గ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీనియర్ సభ్యులు జిల్లా సంఘ జాయింట్ సెక్రెటరీ ఎన్ సుభాన్ సాహెబ్ , మాజీ కార్యదర్శి నల్లపనేని శివ ప్రసాద్, బిరుదు రాజు లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యులో ప్రారంభమైన ఫిల్మ్ ఫెస్ట్



బహుబలిలోని మహీస్మతిని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఈతరం యువతకు మేనేజ్ మెంట్ నైపుణ్యాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానం కూడా అవసరమని టెక్ మహీంద్రా రిక్రూట్ మెంట్ అధిపతి డాక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కెఎల్ విశ్వవిద్యాలయంలోని ఆర్ అండ్‌డి భవనంలో జరిగిన ఎంబిఎ మేనేజ్ మెంట్ ఫెస్ట్ తక్షయా ప్రారంభ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఎంబిఎ విధ్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఎంహెచ్‌ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు మాట్లాడుతూ మేనేజ్ మెంట్ ఫెస్ట్‌లో పాల్గొనడం వలన ఎంబిఎ విద్యార్థులకు ఆధునిక వ్యాపార రంగంలో మార్కెట్ ఎదుర్కొంటున్న ఒడిదుడులు, వాటి మెళుకువలు గురించి తెలుసుకోవడంతో పాటు వ్యాపార, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలు పెంచుకునే అవకాశం ఉందని వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం లలితకళల విభాగం రెండు రోజుల ఫిల్మ్ ఫెస్టివల్‌ను ట్రిపుల్‌ఈ భవనంలో ఎంహెచ్‌ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఫోటో ప్రధర్శన నిర్వహించారు. విజువల్ కమ్యునికేషన్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు రూపొందించిన బాహుబలి నుండి మాహిష్మతి ప్రొడక్షన్ సెట్‌కు చిన్న ప్రతిరూపాన్ని డాక్టర్ ఎం కిషోర్ బాబు ప్రారంభించి విద్యార్థులను అభినందించారు. ఆర్ట్ గ్యాలరీ ప్రదర్శనతో పాటు విజువల్ కమ్యూనికేషన్ విద్యార్థుల ఛాయాచిత్రాలు మరియు పెయింటింగ్‌లతో కూడిన ఫోటో గ్యాలరీని సందర్శించి, ఎక్స్‌పోను ఏర్పాటు చేయడంలో వారి కృషి మరియు నైపుణ్యానికి వారిని ప్రశంసించారు.

ప్రారంభోత్సవాల తర్వాత, ప్రముఖులు విజువల్ కమ్యూనికేషన్ విద్యార్థులచే రచించబడిన ఫిల్మ్ మేకింగ్ పుస్తకానికి బిగినర్స్ గైడ్‌ను కూడా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో విసి డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్‌ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు,ఎంబిఎ విభాగ అధిపతి డాక్టర్ కె.హేమదివ్య, సదస్సు కన్వీనర్ జె.వెంకటరమణ, కో కన్వీనర్ డాక్టర్ శ్యాంసుందర్ త్రిపాఠి, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

దళిత బహుజన సమ్మేళనం విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు:ఏప్రిల్ 25న గుంటూరులో జరిగే దళిత బహుజన హక్కుల సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కొరివి వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రత్తిపాడు సిపిఐ కార్యాలయంలో దళిత బహుజన ఫ్రంట్ ప్రత్తిపాడు నియోజకవర్గ కమిటీ సమావేశం పొందుగల ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరి వినయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బహుజనులు అంబేద్కర్ భావజాల వ్యాప్తికి కృషి చేయాలన్నారు. ఏప్రిల్ 25న గుంటూరులో దళిత గిరిజన సంఘాలన్నిటినీ ఏకం చేసి దళిత బహుజన హక్కుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు భూపతి సునీల్ కుమార్, దళిత బహుజన ఉద్యమాల సంఘం నాయకులు కోడి రెక్క కోటిరత్నం, ఐల మాణిక్యరావు, చంద్ర నాయక్, జె. శ్రీకాంత్, రామ్‌రాజ్ వసంతకుమార్, గెరా రత్తయ్య, దళిత నాయకులు పాల్గొన్నారు.

108 లో ప్రసవం..తల్లీ బిడ్డా క్షేమం

ప్రజాశక్తి - చేబ్రోలు



మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ నల్లనూకల శివలక్ష్మీ (23)కి పురిటి నొప్పులు రావడంతో శుక్రవారం 108కి సమాచారం అందించారు. 108 సిబ్బంది కె.అనిల్ కుమార్ ఈఎంటి, వి.కిషోర్‌బాబు పైలట్‌లు 108 వాహనలో ఆమెను తీసుకొని తెనాలి ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోనే శివ నాగలక్ష్మి మగ బిడ్డను ప్రసవించింది. అనంతరం తల్లి, బిడ్డను తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చామాని, తల్లీ బిడ్డా ఇద్దరూ క్షేమంగా ఆరోగ్యంగా ఉన్నారని సిబ్బంది తెలిపారు. 108 సిబ్బంది అందించిన సేవలకు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

ఆర్‌టిసి బస్సును ఢీకొన్న మినీ వ్యాన్

ఒకరి మృతి -11 మందికి తీవ్ర గాయాలు



రోడ్డుపై బస్సు, మినీ వ్యాన్, మృతుడు హరిదాసు సాయికృష్ణ, గాయపడిన ప్రయాణికురాలు

ప్రజాశక్తి- మేడికొండూరు : రోడ్డుపై ఎదురుగా వస్తున్న ఆర్‌టిసి బస్సును మినీ వ్యాన్ ఢీకొని ఒకరి మృతి చెందగా,11 మందికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని పేరేచర్ల నరసరావుపేట బ్రిడ్జిపై శుక్రవారం చోటు చేసుకుంది. గుంటూరు నుండి ప్రయాణికులతో నరసరావుపేట వెళుతున్న ఆర్‌టిసి బస్సును, నరసరావుపేట నుండి రేపల్లె వెళుతున్న మినీ వ్యాను ముందు వెళుతున్న కారును అధిగమించే క్రమంలో ఎదురుగా వస్తున్న బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మినీ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న రేపల్లెకు చెందిన డ్రైవర్ హరిదాసు సాయికృష్ణ (35) గుంటూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. అతని భార్య రేఖకు తీవ్ర గాయాలయ్యాయి. ఆర్‌టిసి బస్సు డ్రైవరు సడన్‌గా బ్రేక్ వేయడంతో బస్సులో ప్రయాణిస్తున్న పదిమంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. స్థానికులు క్షత గాత్రులను గుంటూరు ఆసుపత్రికి తరలించారు. మేడి కొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదే సమయంలో అ మార్గాన వెళుతున్న గుంటూరు నగరం మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు ప్రమాద సంఘటనను గుర్తించి అక్కడికి వచ్చి సమాచారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షత గ్రాత్రులపై ఆరా తీశారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న వాహనాలను క్రమ బద్దీకరించేందుకు అధికారులతో మాట్లాడారు. బ్రిడ్జి పైన ప్రమాదం జరగడంతో వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.



రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

వికలాంగుల సేవా కేంద్రాల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి నుండి అనుమతులు పొందిన అనాధ బాల బాలికలు, స్త్రీలు, వృద్దులు, మానసిక, శారీరక వికలాంగుల సంరక్షణ కోసం నిర్వహిస్తున్న సేవా కేంద్రాలలో విజిలెన్సు అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. తెనాలిలోని జివిజి స్వాధార్ హోం, ఉజ్వల హెూం, జీవీజీ స్కూల్, పెదకాకానిలోని బాలికా సదనం, గుంటూరు కళా భారతి సోషల్ వెల్ఫేర్ సొసైటీ సెంటర్ ఫర్ బ్లైండ్, గుంటూరులోని లీమా మూగ శారీరక మానసిక వికలాంగుల సంక్షేమ సెంటర్, పెదకాకానిలోని మాతశ్రీ చిల్డ్రన్ హెూం, పట్టాభిపురంలోని మారక ద్రవ్య వ్యసన విముక్తి డిఎడిక్షన్ సెంటర్‌లలో తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో సిబ్బంది పనితీరు, హాజరు, వసతులు, మొదలైన అంశములను పరిశీలించారు. తనిఖీలలో విజిలెన్స్ డిఈ కెవివి.కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.శివనారాయణ, ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మారెడ్డి, తహశీల్దార్ కె.నాగమల్లేశ్వర రావు, వ్యవసాయ అధికారిణి జె.వాసంతి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామచంద్రయ్య, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ షేక్ సైదులు పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్ కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-మంగళగిరి

గుడ్ ఫ్రైడే ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకుని క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక,పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న జరిగే ప్రపంచ శాంతి ర్యాలీ కరపత్రాలను ఎమ్మెల్యే ఆళ్ళ రామకష్ణారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గ సభ్యులు కేకే రవికుమార్, కె.రుఫస్, పి. తిమోతి, ఏ.వీ.ఎస్. మనీ, మల్లవరపు రమేష్, ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి ఇక్బాల్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-తాడేపల్లి

బాల్యం పిల్లల హక్కు అని, వారి హక్కులను పరిరక్షించే బాధ్యత అందరిపై ఉందని ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ కె. అనూష అన్నారు. శుక్రవాంర గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ హ్యూమన్ రైట్స్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ సిస్టర్ లతా ఆధ్వర్యంలో స్థానిక మరారెడ్డి ఎస్‌టి కాలనీలోని మోటివేషన్ సెంటర్‌లో పేరెంట్స్ ఎడ్యుకేషన్ చైల్డ్ ప్రొటెక్షన్ సిస్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఆమె మాట్లాడుతూ బాలలందరు బడిలో ఉండాలని, బడి బయట ఉండకూడదని అన్నారు. ఎవరైనా పిల్లలు భిక్షాటన చేసిన ప్రమాదకరమైన పనుల్లో ఉన్న 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేయాలని, ఆపదలో ఉన్న బాలబాలికలు రక్షిద్దామని తెలిపారు. పెద్దకాకాని మండల్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ బివిజయలక్ష్మి మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు అమ్మాయికి పెళ్లి చేస్తే శిక్ష అర్హులు అవుతారని, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు గురించి తెలిపారు. మంగళగిరి మండల్ ఫెసిలిటేటర్ ఎన్. నాగమణి, తుళ్లూరు మండల్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ డి. అనిల్‌లు బాలహక్కులపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మహిళలు, పురుషులు , మోటివేషన్ టీచర్ ఎం.పావని పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న ఎస్‌టి కాలనీ మహిళలు



వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రోశయ్య

వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-పెదకాకాని

పెదకాకానిలో వంగవీటి మోహనరంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, రాధరంగా మిత్రమండలి వంగవీటి నరేంద్రలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్య మాట్లాడుతూ వంగవీటి రంగా ఒక కులానికి చెందిన వారు కాదని బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకుడని కొనియాడారు. వంగవీటి నరేంద్ర మాట్లాడుతూ ఏ గడపకి కష్టం వచ్చినా మా బాబాయ్‌ని అన్నా అని పిలిచేవారని ఆయన విగ్రహం చూస్తే న్యాయం నీతి గుర్తుకు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జోసెఫ్, జడ్పీటీసీ సభ్యుల గోళ్ళ. జ్యోతి , ఎంపీపీ శ్రీనివాసరావు ,సర్పంచ్ గోళ్ళ స్వరూపరాణ, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకశ్వర్లుపాల్గొన్నారు.



లేగ దూడల ప్రదర్శన

ప్రజాశక్తి-ముప్పాళ్ల: మండలంలోని చాగంటి వారిపాలెంలో పశుగణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి పశుగణాభివద్ధి సంస్థ వైద్యులు డాక్టర్ ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.ఈ ప్రదర్శనను ఎంపిపి పద్మా రామలింగారెడ్డి, చాగంటివారిపాలెం సర్పంచ్ పీలా గాయత్రీలక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వైద్యులు మాట్లాడుతూ లేగ దూడల పెంపకంలో తీసుకోవాలని జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వివరించారు. ఈ సందర్భంగా 52 లేగ దూడలు ఈ ప్రదర్శనలో పాల్గొనగా అందులో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన దూడలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు పుల్లారెడ్డి, కరుణాకర్ రెడ్డి,పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బైజూస్ ట్యాబ్‌లకు మరమ్మతులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

డిజిటల్ లెర్నింగ్ ఇంప్రూవ్ చేయటంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులు ఉపయోగిస్తున్న ట్యాబ్‌లలో కొన్ని సాంకేతి కారణాలు ఉండటం గమనించి వాటికి మరమ్మతులు చేస్తున్నట్లు రాష్ట్ర మోడల్ అధికారి సిహెచ్ వివి రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సాంకేతిక నిపుణులు తెనాలి మున్సిపల్ పాఠశాలలను సందర్శించారు. డిస్ట్రిక్ట్ నోడల్ పర్సన్ ఎన్ పూర్ణచంద్రరావు, టెక్కోర కంపెనీ సుమంత్‌లు పట్టణంలోని మారిస్ పేట ఎస్సీఆర్ స్కూల్ విద్యార్థుల టాబ్స్‌ను పరిశీలించారు. లాగిన్‌లో లోపాలు, బైజుస్ అప్లికేషన్‌కు సంబంధించిన సాంకేతిక లోపాలను సరి చేశారు. టాబ్ పనిచేయని పక్షంలో విద్యార్థి లేదా తల్లిదండ్రులు సంబంధిత వార్డు ఎడ్యుకేషన్ సెక్రెటరీకి తెలియజేసే విధంగా ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పివి సుధారాణి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తరగతి గదిలో ఉపాధ్యాయుని బోధనతో పాటుగా ట్యాబ్ కంటెంట్ ద్వారా సబ్జెక్టును ఇంటిదగ్గరే మరింతగా అభివృద్ధి పరచుకుని ఉత్తమ మార్కులు సాధించాలన్నారు.

ఏప్రిల్ 7 నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ఏప్రిల్ 7 నుంచి నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు డోర్ టు డోర్ నిర్వహించాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆదేశించారు. శుక్రవారం దొప్పలపూడి అడ్డరోడ్లోని క్రాస్ రోడ్‌లో గల గోవాడ ఫంక్షన్ హాల్‌లో సచివాలయం కన్వీనర్లు కో-ఆర్డినేటర్లు, గృహ సారధులు వైసిపి నాయకులు; స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన మెరుగైన పాలనను ప్రతి ఇంటికి తిరిగి తెలపాలని తెలిపారు.

ముగిసిన జాతీయ కమ్యూనిక్ సదస్సు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో జరిగిన జాతీయ కమ్యూనిక్ సదస్సు శుక్రవారం ఘనంగా ముగిసింది. ఆర్కిటెక్చర్ రంగంలోని ప్రముఖులు భ్యాంబు ఉమేన్ ఆఫ్ ఇండియా ఆర్కిటెక్ట్ నీలమ్ మంజునాథ్, ఆర్కిటెక్ట్ రిషాబ్ వంటి ప్రముఖులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్కిటెక్చర్ విబాగ అధిపతి ఆర్కిటిక్ ప్రియా మాట్లాడుతూ కెఎల్ స్కూల్ అఫ్ ఆర్కిటెక్చర్ మరో మైలు రాయి దాటిందన్నారు. ప్రభుత్వ నేషనల్ మాన్యుమెంట్స్ అథారిటీతో గజిట్‌లో అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. ఆర్కిటెక్ట్‌నీలం మంజునాథ్ మాట్లాడుతూ పర్యావరణం నుంచి నేర్చుకుంటూ ఎలా కట్టడాలు కట్టాలి, మన ప్రకృతిని కాపాడుకోవాలనే అంశాలను ఆర్కిటెక్ట్ విద్యార్థులకు వివరించారు. ఆర్కిటెక్ట్ రిషబ్ వాద్వా మాట్లాడుతూ ఆర్కిటెక్చర్ రంగంలో నూతన విధానాలను, మేటా వర్స్ యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, వర్క్‌షాప్స్, డిబేట్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో విసి డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, ఎంహెచ్‌ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఆర్కిటెక్చర్ విభాగ డిప్యూటీ అధిపతి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



ముగింపు సభలో పాల్గొన్న ప్రముఖ ఆర్కిటెక్ట్ లు, విభాగ అధిపతులు, అధ్యాపకులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వేముల వెంకటేశ్వర్లు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఎంసెట్, పాలిసెట్‌కు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శిక్షణ

ప్రజాశక్తి - మాచర్ల

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మాచర్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గతేడాది మాదిరే ఈ ఏడాదీ విద్యార్థులకు ఎంసెట్, పాలిసెట్, ఎపిఆర్‌జెసి ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణివ్వనున్నారు. ఈ మేరకు పోస్టర్‌ను ఆపిల్ ఐఐటి ఫౌండేషన్ స్కూల్స్ చైర్మన్ వేముల వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గతేడాది 120 మంది పాలిటెక్నిక్‌లో శిక్షణ పొందగా వీరిలో 117 మంది అర్హత సాధించడం చిన్న విషయం కాదని వేముల వెంకటేశ్వర్లు అన్నారు. వీరిలో 10026 ర్యాంకుతో పట్టణానికి చెందిన టి.వైష్ణవి పట్టణంలోని కోచింగ్ సెంటర్లలో ప్రథమ స్థానంలో నిలవడం హర్షణీయమన్నారు. ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎస్.రాజు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో శిక్షణతోపాటు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందిస్తామని, వీటితోపాటు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులూ నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.జ్యోతిష్, చైతన్య, సుధా, భాభాస్కర్‌రెడ్డి, మండల కార్యదర్శి రాఘవేంద్ర పాల్గొన్నారు.


కళా వేదికను ప్రారంభిస్తున్న జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు

ఫణిదానికి హైకోర్టు న్యాయమూర్తి రాక

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మండలంలోని ఫణిదం గ్రామానికి చెందిన పంచుమర్తి వాసుదేవరావు ప్రథమ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రూ.15 లక్షలతో నిర్మిస్తున్న పంచుమర్తి వాసుదేవరావు కళావేదిక, చలివేంద్రం భవనం, శ్మశానంలో నిర్వహించిన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన సంస్మరణ సభలో మాట్లాడారు. జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్.వెంకటేశ్వర్లు, పి.అప్పారావు పాల్గొన్నారు.

'కోర్టు అంటే మంత్రికి గౌరవం ఉందా?'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మురికిపూడి గ్రానైట్ భూములపై హైకోర్టు స్టే ఇచ్చినా అక్కడ పనులు కొనసాగిస్తున్నారంటే కోర్టుపై స్థానిక మంత్రి విడదల రజినికి గౌరవం ఉందో లేదో చెప్పాలని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తవ్వకాలు ఆపారో లేదో చూడ్డానికి మంత్రికి ధైర్యముంటే మురికిపూడి గ్రానైట్ భూముల వద్దకు రావాలని, మీడియా సమక్షంలో చూద్దామని సవాలు విసిరారు. వైసిపి అవినీతి, అరాచకాలకు వ్యతిరేకంగా ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లు తీర్పునిచ్చారని, రాబోయే ఎన్నికల్లో స్థానిక దోపిడీ, అక్రమాలకు వ్యతిరేకంగా తీర్పునివ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

పట్టణాల్లోనూ ఉపాధిహామీ చట్టాన్ని అమలు చేయాలి


సత్తెనపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ, రెంటపాళ్లలో ప్రచారం



5న నిర్వహించే చలోఢిల్లీ జయప్రదం కోసం పోస్టర్ ఆవిష్కరణ, బైక్‌ర్యాలీ

ప్రజాశక్తి-సత్తెనపల్లి, సత్తెనపల్లి రూరల్

పట్టణాల్లోనూ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శివనాగరాణి డిమాండ్ చేశారు. దీంతోపాటు పటిష్టంగా ఉపాధి హామీ అమలు, నిధులు, పనిదినాల పెంపు, కూలీ పెంపు తదితర అంశాలపై 5వ తేదీన నిర్వహించే చలోఢిల్లీని వ్యవసాయ కార్మికులు జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కరపత్రాన్ని శుక్రవారం స్థానిక లెనిన్ నగర్‌లో వ్యవసాయ కూలీలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో రూ.రెండు లక్షల కోట్లకు పెంచాలని, కుటుంబానికి 200 రోజులు పని, కూలి రూ.600 ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం పార్లమెంట్ మార్చ్‌కు అందరూ తరలిరావాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు జె.రాజ్‌కుమార్, వి.పద్మ పాల్గొన్నారు.

మండలంలోని రెంటపాళ్లలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు మాట్లాడారు. నాయకులు ఆర్.పురుషోత్తం, నవతరం భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నాయకులు కె.దత్తాత్రేయులు, కె.ఆంజనేయులు, బి.దానియేలు, బి.రాంబాబు, ఆర్.వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడారు. ఎం.వెంకటరెడ్డి, కె.సాంబశివరావు, జి.జాలయ్య, నాగమల్లేశ్వరరావు, సైదాఖాన్, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- చిలకలూరిపేట

చలోఢిల్లీ జయప్రదం కోసం పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళామందిర్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులకు కపత్రాలు పంపిణీ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎం.విల్సన్, ప్రభాకర్‌రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, పి.గణేష్, కళ్యాణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


చిలకలూరిపేటలో బైక్‌ర్యాలీ, మాదలలో కరపత్రాల పంపిణీ



సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు రూ.8.8 కోట్ల ప్రతిపాదనలు

డంపింగ్‌యార్డుల సమస్య పరిష్కారానికి చర్యలు : మంత్రి రాంబాబు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్


కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాంబాబు

పట్టణంలో ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న డంపింగ్ యార్డులకు శాశ్వత పరిష్కారం చూపుతామని, రెండు మూడు నెలల్లో ఈ ప్రక్రియను మొదలుపెడతామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. చైర్మన్ లక్ష్మి తులిసి సాంబశివరావు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎక్స్ అఫిషియో సభ్యునిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ భవిష్యత్ అవసరాల దృష్ట్యా మురుగు నీటిని శుద్ధి చేసి తిరిగి తాగునీటిగా వినియోగంలోకి తెచ్చేలా సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ.8.8 కోట్లు అవసరమని, ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. ఈద్గా చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.62 లక్షలు మంజూర య్యాయని, ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున 15 సచివాల యాలకు రూ.3 కోట్లు మంజూరు చేశామని వివరించారు. ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన అంశాలకు కమిషనర్ షమ్మి జవాబు ఇచ్చారు. వైస్ చైర్మన్‌లు నాగుర్‌మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలో చేర్చొద్దని నిరసన

ప్రజాశక్తి - వినుకొండ



బోయ వాల్మీకి, బెంతు, ఒరియాలను ఎస్టీ జాబితాల్లో చేర్చేందుకు అసెంబ్లీ చేసిన తీరాక్మనాన్ని, జీవో 52ను రద్దు చేయాలని ఆల్ ఇండియా బంజార సేవ సంఘం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బంజారాలు ఇప్పుడిప్పుడే అభ్యున్నతి సాధిస్తున్నారని, గూడేలు, తండాల నుండి గ్రామ, పట్టణ స్థాయికి చేరుతున్నారని చెప్పారు. ఇలాంటి తరుణంలో బోయ, వాల్మీకి, బెంతు ఒరియా తదితర అభివృద్ధి చెందిన సామాజిక తరగతులను ఎస్టీ జాబితాలో చేరిస్తే బంజారాలకు నష్టమని చెప్పారు. ఎస్టీల్లో బంజారాలు 50 లక్షల మంది ఉండగా బెంతు, బోయ, వాల్మికి, ఒరియా వారు 32 లక్షలకు పైగా ఉంటారని, ప్రభుత్వ చర్యతో బంజారాలకు రిజర్వేషన్లు సరిగా అందగా మళ్లీ మరింత వెనకబాటుకు గురవుతారని, వీరి పిల్లల భవిష్యత్ నాశనమవుతుందని అన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం దృష్టిసారించి జీవోను రద్దు చేయాలని, అప్పటి వరకూ ఉద్యమిస్తామని చెప్పారు. కేంద్రం దృష్టికీ ఈ అంశాలను తీసుకెళ్తామన్నారు.

రైతుల వద్ద మంత్రి రజిని ముడుపులు

టిడిపి కౌన్సిలర్ ఆరోపణ - వాగ్వాదాల నడుమే ఎజెండాకు ఆమోదం


ప్రజాశక్తి-చిలకలూరిపేట


టిడిపి-వైసిపి కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం

ప్రతిపక్ష కౌన్సిలర్ల విమర్శలు, అధికార పక్షం ప్రతివిమర్శలు, వెరసి ఇరుపక్షాల వాదోపవాదాల నడుమ 34 అంశాలతో కూడిన ఎజెండా ఆమోదం పొందింది. కౌన్సిల్ సమావేశాన్ని చైర్మన్ షేక్ రఫానీ అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో శుక్రవారం నిర్వహించారు. మున్సిపాల్టీ అనుమతి లేకుండా వేసుకున్న నీటి కుళాయిలను క్రమబద్ధీకరించే అంశంపై సలహాలు సూచనలను చైర్మన్ ఆహ్వానించగా టిడిపి ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారుల, అధికార పార్టీ వారి అనుమతి, సహకారం లేకుండా కుళాయిలు ఎలా వేసుకున్నారని ప్రశ్నించారు. దీనిపై కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. జగనన్న కాలనీల్లో అభివృద్ధి లేదని, రైతులు వద్ద మంత్రి భారీగా ముడుపులు తీసుకోవడం వల్ల హైకోర్టు నోటీసులు జారీ చేసిందని శ్రీనివాసరావు ఆరోపించారు. దీంతో చైర్మన్ ఆగ్రహానికి గురయ్యారు. సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. వైసిపి కౌన్సిలర్లు మౌలాలి, కోటా శ్రీనివాసరావు, ఓలేటి వెంకటేశ్వర్లు తదితరులు గంగా శ్రీనివాసరావు వ్యాఖ్యలకు అభ్యంతరం చెబుతూ వాగ్వాదానికి దిగారు. ఈ గందరగోళంలోనే అజెండాను ఆమోదిస్తున్నట్లు ప్రకటించి సమావేశాన్ని చైర్మన్ ముగించారు. అనంతరం కౌన్సిల్ హాలు వెలుపల విలేకర్లతో గంగ శ్రీనివాసరావు మాట్లాడారు. జనవరి ఒకటిన మంత్రి ఇంటి వద్ద జరిగిన సభకు మున్సిపాల్టీ నిధులు ఎందుకు ఖర్చు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. కస్తూరి రోడ్డులోని మసీదు పక్కన బార్‌షాపు ఎదుట అక్రమంగా షెడ్లు వేశారని అన్నారు. వీటిపై పోరాడతామని చెప్పారు.

కందులవారిపాలెంలో రెండు అక్షరాల ప్రేమ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



విశ్వ జాగృతి మూవీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'రెండు అక్షరాల ప్రేమ' సినిమా మొదటి షెడ్యూల్లో భాగంగా సత్తెనపల్లి మండల కందులవారిపాలెంలోని మర్రి పానిరెడ్డి అప్పమ్మ ప్రాంగణంలో కొన్ని క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ చిత్రానికి హీరో చందు కాగా ప్రతి నాయకుని పాత్రను ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నకేశవ పోషిస్తు న్నారు. ఇతర పాత్రల్లో రంగస్థలం నటులు బత్తినేని వెంకట లక్ష్మయ్య, షేక్ సుభాని, నరేష్, బాబా, కొండపల్లి రమేష్, చిన్న, వెంకన్న, శ్యాంబాబు, నాని, తిరుపతి, ప్రభు, గోపి, కేశవ నటించారు. చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం జిమ్మీ అబ్బూరి కాగా నిర్మాతగా బలరాం వ్యవహరిస్తున్నారు. రమేష్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఫైట్ మాస్టర్‌గా హంటు, మేకప్ శ్యాం ప్రసాద్ వ్యవహరిస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది నిరంకుశ వైఖరి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ


సిపిఐ ర్యాలీని ప్రారంభించిన రామకృష్ణ

ప్రజాశక్తి-మంగళగిరి
రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డిని, కేంద్రంలో నరేంద్ర మోడీని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. శుక్రవారం నాటికి రాజధాని గ్రామమైన మందడంలో అమరావతి రాజధాని కొనసాగించాలని కోరుతూ అమరావతి రైతులు చేస్తున్న ఉద్యమం 1200 రోజులకు చేరింది. ఈ సందర్భంగా సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు మంగళగిరి సీపీఐ కార్యాలయం నుండి సిపిఐ శ్రేణులు బైక్ ర్యాలీతో బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీని రామకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగుతుందని విమర్శించారు. వైసీపీని ఓడించేందుకు రాష్ట్రంలో కలిసి వచ్చే పార్టీలను జతకట్టి జగన్ ఓడించేందుకు సిపిఐ ప్రయత్నిస్తుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో జగన్ను ఓడించేందుకు సిపిఐ అన్ని ప్రయత్నాలను చేస్తుందని అన్నారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం వ్యవహరించిన తీరును గమనిస్తే బిజెపితో కలిసి వెళ్లే అవకాశం లేదని అనుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా జనసేన పార్టీ కూడా అలాగే ఉందని తాము భావిస్తున్నామని అన్నారు. అందువలన జగన్మోహన్ రెడ్డిని ఓడించేందుకు రాష్ట్రంలో కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని ఎన్నికల్లో వెళతామని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమవుతున్నాయని అన్నారు. ఇప్పటికే 16 ప్రతిపక్ష పార్టీలు ఒక తాటి మీదకు వచ్చాయని తెలిపారు. మోడీని కూడా ఇంటికి పంపించాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, స్థానిక సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, కే కాసియా, జే జాన్ బాబు, ఏ ప్రభాకర్, చిన్ని సత్యనారాయణ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


మాట్లడుతున్న పాశం రామారావు

కేంద్ర ప్రభుత్వ విధానం వల్లే కార్మికుల తొలగింపు

ప్రజాశక్తి-మంగళగిరి :కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్లనే మంగళగిరి ఎయిమ్స్‌లో సెక్యూరిటీ గార్డ్స్ ను తొలగించడం జరిగిందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. ఎయిమ్స్‌లో తొలగించిన 71 మంది సెక్యూరిటీ గార్డ్స్ ను తిరిగి పనిలోకి తీసుకోవాలని కోరుతూ ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్, సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎయిమ్స్ గేటు వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి ఐదవ రోజు చేరాయి. దీక్షా శిబిరాన్ని రామారావు సందర్శించి మద్దతు తెలియజేశారు. దీక్షా శిబిరాన్ని సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్ ప్రారంభించారు. రామారావు తన ప్రసంగానికి కొనసాగిస్తూ నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ ను తొలగించడం అన్యాయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో నడుస్తున్న ఎయిమ్స్‌లో సెక్యూరిటీ గార్డ్స్ ను తొలగింపు చర్య ఖండిస్తున్నామని అన్నారు. . నిత్యవసర వస్తువుల ధరలు అరికట్టే పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం లేదని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వలన అన్ని నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుతాయని అన్నారు. సెక్యూరిటీ గార్డులను తొలగించిన దానిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సమస్యపై జోక్యం చేసుకోవాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ చంగయ్య మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఈ సమస్య గురించి పట్టించుకోవడంలేదని విమర్శించారు. పనిలోకి తీసుకునే అంతవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దీక్షలో కే శ్రీనివాసరావు, కే బ్రహ్మయ్య, పి శ్యాం ప్రసాద్, ఎస్ శివయ్య, జి వేణు పాల్గొన్నారు. సెక్యూరిటీ అసోసియేషన్ నాయకులు జి కోటేశ్వరరావు, పి శివశంకర్, పి సాంబశివరావు, ఆర్ రంగారావు, యు వెంకటేశ్వరావు, కే బుజ్జి బాబు, కే వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

చలోఢిల్లీని జయప్రదం చేయండి.. విస్తృత ప్రచారం


గుంటూరు సభలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజి

ప్రజాశక్తి-గుంటూరు
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలంతా ఐక్యంగా ప్రతిఘటించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి పిలుపునిచ్చారు. ఏప్రిల్ 5న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు తలపెట్టిన చలో ఢిల్లీకి మద్దతుగా సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ సెంటర్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం శంకర్ విలాస్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నగర పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన సభలో నేతాజి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలో ప్రజల సంపదను కార్పొరేట్లకు అప్పగించటానికి అశ్వమేధ యాగం చేస్తున్నారని, అందుకు సిబిఐ, ఐటి వంటి సంస్థలను ప్రయోగిస్తున్నారన్నారు.బిజెపి అధికారం చేపట్టి దాదాపు 9ఏళ్ల కావస్తుందని, మోడి ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేరలేదన్నారు. ధరలు అదుపులోకి తీసుకొస్తామని, నల్లధనం వెలికి తీస్తామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇలా పలు వాగ్ధానాలు చేసి విస్మరించారన్నారు. మోడీ హయాంలో పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు గతంలో ఎన్నడూ లేని స్థాయికి పెరిగాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులకు భద్రత కరువైందన్నారు. మరోవైపు ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుక మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. మోడీ కుట్రలను గ్రహించి, ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు వివికె సురేష్ మాట్లాడుతూ ప్రజాధనంతో ఏర్పాటు చేసుకున్న విశాఖ ఉక్కు, రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఇన్సూరెన్స్ వంటి సంస్థలను ప్రైవేటు పెట్టుబడిదారులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్‌కె అబ్దుల్ సలీం మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మొత్తం కార్మిక చట్టాలను మార్చి పెట్టుబడిదారులకు అనుకూలమైన లేబర్ కోడ్స్‌ను తెచ్చిందని, దీని వల్ల కార్మికవర్గమంతా బానిసలుగా మారతారని అన్నారు. సభానంతరం చలో ఢిల్లీ కార్యక్రమానికి హాజరవుతున్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులను పూలమాలలు వేసి అభినందించారు. కార్యక్రమంలో సిఐటియు గుంటూరు నగర తూర్పు


కొల్లిపర మండలంలో ప్రచారం


పెదకాకానిలో ప్రచారం


తాడేపల్లి రూరల్ మండలంలో ప్రచారం


మేడికొండూరులో

ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, సిఐటియు పశ్చిమ అధ్యక్షులు బి. సత్యన్నారాయణ, షేక్ మస్తాన్‌వలి, ఆది నికల్సన్, కె.నళినీకాంత్, జి.శంకరరావు, తుపాకుల రాధ, పి.శ్రీనివాసరావు, యం.వెంకటనరసయ్య, ఎల్ఐసి యూనియన్ నాయకులు సిహెచ్ రాజేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్. అరుణ, మెడికల్ రిప్రజెంటెటీవ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ కుమార్, బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ, ఉద్యోగ, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక ర్యాలీని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర రావు అన్నారు. శుక్రవారం ఎంటిఎంసీ పరిధిలోని విలీన గ్రామాలలో ప్రజా సంఘాల నాయకులు విస్తృతంగా మైకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంచనపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన ప్రచార జాతలో శివశంకరరావు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ, కార్యదర్శి వర్గ సభ్యులు వేముల దుర్గారావు, బూరగా వెంకటేశ్వరరావు, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి భక్తుల సంసోను, నీరుడు దుర్గారావు, మహిళా సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కొండపల్లి యశోద, నాయకులు అమ్మిశెట్టి రామారావు, కంచర్ల జేమ్స్, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి: ఛలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ రైతు సంఘం ఆద్వర్యంలో పట్టణ, రూరల్, కొల్లిపర మండల పరిధిలో శుక్రవారం ఆటో ప్రచారం నిర్వహించాచరు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్‌వలి, షేక్ కరిముల్లా శ్రీనివాసరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదకాకాని : పెదకాకాని మండలంలోని నంబూరు, కొప్పురావూరు, వెనిగండ్ల, అగతారపాడు, తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు, గోళ్ళముడి, వెంకట కృష్ణాపురం గ్రామాలలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె చిన రాగవయ్య, బి సాంబయ్య, ఏ నాగేశ్వరావు, ఎం సాంబయ్య, జై రాజ్యలక్ష్మి, సిహెచ్ రామకష్ణారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మేడికొండూరు
చలో ఢిల్లీ జయప్రదం చేయాలని కోరుతూ మేడికొండూరు మండలం పేరేచర్లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఎస్‌కె భాష, బొట్ట రామకృష్ణ ప్రసంగించారు.కార్యక్రమంలో నాయకులు సాదిక్, మోహన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేస్తున్న ముఖేష్‌కుమార్ పటేల్, వై.వి.ఆంజనేయులు, తదితరులు

ఘనంగా చలపతి ఫార్మసీ వార్షికోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు
లాంలోని చలపతి ఫార్మసీ కాలేజి 19వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. 2022-23 విద్యా సంవత్సరంలో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలతోపాటు, జ్ఞాపికలు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భారత ఫార్మసీ మండలి అధ్యక్షులు డాక్టర్ ముఖేష్‌కుమార్ పటేల్, పిసిఐ ఈసీ మెంబర్ డాక్టర్ యం.వి.రమణ, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ యల్.జె.సంధ్యావలి, అహల్య నర్సింగ్ హోమ్ డాక్టర్ యన్.ఉమాశంకర్, ఐతాన్ ఫార్మా ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్.రమణకుమార్, పిసిఐ ఈసీ సభ్యులు డాక్టర్ ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి తదితరులు ప్రసంగించారు. అలాగే త్వరలో విడుదల కానున్న 'ఎదురు చూపు' చిత్ర బృందం పాల్గొని సందడి చేశారు. ఈ వేడుకులకు చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, సెక్రెటరీ వై.సుజిత్ అధ్యక్షత వహించారు. ముఖేష్‌కుమార్ పటేల్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఫార్మసిస్టులు ముఖ్యభూమిక పోషించారని అన్నారు. ఫార్మసీ రంగంలో మన దేశం ఉన్నతి సాధించిందని, ఔషధ తయారీ ప్రక్రియలో, పరిశోధనా విభాగంలో మనం ఇతర దేశాల కంటే ముందంజలో ఉన్నామని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు వైవి ఆంజనేయులు గోల్డ్‌మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం

మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి
మూడేళ్లలో 30 లక్షలు పక్కా గృహాలు నిర్మిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం కనీసం మూడు లక్షలు కూడా నిర్మించలేకపోయిందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. టిడిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి హయంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను రూపాయికే ఇస్తామని రెండేళ్ల క్రితం ఆర్భాటపు ప్రకటనలు చేసిన సిఎం జగన్ ఇంత వరకు ఎక్కడా ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇళ్ల స్థలాలకోసం జరిగిన భూసేకరణ, జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పన పేరుతో భారీ కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. దాదాపు రూ.7 వేల కోట్లు వైసిపి నేతలు పంచుకున్నారని అన్నారు. తెనాలిలో రూ.150కోట్ల అవినీతి జరిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో 8 లక్షల టిడ్కో గహాల నిర్మాణం కొనసాగించి 95శాతం పూర్తి చేస్తే ఇంతవరకు లబ్ధిదారులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కోర్టు టిడ్కో లబ్ధిదారులకు తక్షణమే ఇళ్లను ఇవ్వాలని తీర్పు ఇస్తే దానికి ఇంతవరకు ఎలాంటి సమాధానం ప్రభుత్వం నుంచి లేకపోవడం ఇంతటి నిర్లక్షానికి ఎవరు భాద్యులు అని ప్రశ్నించారు. టిడ్కో ఇళ్లు ఇవ్వకుండానే వారికి బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయని, రుణాలకు కిస్తీ కట్టాలని బ్యాంకర్లు లబ్ధిదారులను వత్తిడి చేస్తున్నాయని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో ప్రభుత్వం కోట్లాది రూపాయలను బ్యాంక్‌ల నుంచి రుణాలు తీసుకుని ఆ భారం లబ్ధిదారులపై వేస్తున్నారని అన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు పిల్లి మాణిక్యరావు, దాసరి రాజమాష్టారు, చిట్టాబత్తిన శ్రీనివాసరావు(చిట్టిబాబు), కల్లూరి శ్రీనివాసరావు, దామచర్ల శ్రీనివాసరావు, నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు, రావిపాటి సాయికష్ణ, మన్నవ వంశీకష్ణ, గుడిమెట్ల దయారత్నం, మల్లెంపూడి శ్రీనివాసరావు, కోకా బాలాజీ, ఏలూరి నరేంద్ర పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణి


నాదెండ్లలో జరిగిన కార్యక్రమంలో ఆసర చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-నాదెండ్ల

అమ్మ కడపులో బిడ్డ నుంచి, అవ్వల వరకు అన్ని దశల్లో మహిళలకు పూర్తి అండగా ఉన్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని మండల కేంద్రం నాదెండ్లలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ఆసరా పథకం కింద ఒక్క నాదెండ్ల మండలంలోని లబ్ధిదారులకు రూ.9.13 కోట్ల లబ్ధి చేకూ రిందని అన్నారు. ఏకంగా 1117 గ్రూపు లకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ అయిందని చెప్పారు. ఈ పథకం కింద మండలంలో 70 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. **కారెంపూడి:** రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మండలానికి సంబంధించి మహిళలకు వివిధ పథకాల రూపంలో రూ. 240 కోట్లు అందజేశామని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే, పిన్నెల్లి రామ కృష్ణా రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అసరా చెక్కుల పంపిణి కార్యక్రమానికి పల్నాడు జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. బాలునాయక్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసరా పథకం ద్వారా మండలానికి సంబంధించి 944 సం ఘాలకు రూ.6.94 కోట్లు నేరుగా బ్యాంకు ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. శ్రీనిధి ద్వారా మండలానికి సం బంధించి 193 సంఘాలకు రూ.3,39, 00,000 చెక్కును ఎమ్మెల్యే పంపిణి చేశారు. అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన పట్టణానికి చెందిన షేక్ సుభాని కుటుంబసభ్యులకు వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం.శారద శ్రీని వాసరెడ్డి, జడ్పీటీసీ షేక్.షఫీ, పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అక్బర్ జానీ బాషా, బి. అల్లయ్య, సర్పంచ్ రామావత్. ప్రమీల బాయి తేజానాయక్ తదితరులు పాల్గొన్నారు. **పిడుగురాళ్ళ:** స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. పిడుగురాళ్ల అర్బన్, మండలం , మాచవరం మండలాల పరిధిలోని డ్వాక్రా సంఘాలకు వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. పిడుగురాళ్ళ అర్బన్ పరిధిలో ఉన్న 538 గ్రూపులకు సుమారు రూ. 3.49 కోట్ల ,మండలం పరిధిలోని 846 గ్రూపలకు సుమారు రూ.3.98 కోట్లు,మాచవరం మండలం పరిధిలోని 810గ్రూపులకు రూ.5.49 కోట్ల చెక్కులు అందించారు. .**అచ్చంపేట:** స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవ రణలో జరిగిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర రావు పాల్గొన్నారు. మండలానికి సం బంధించిన 976 మంది లబ్ధిదారులకు, రూ.6.44 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం జడ్పి పిహెచ్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని ఎమ్మెల్యే అందజేశారు.

జడ్పిటిసి తుమ విజయ ప్రతాపరెడ్డి, ఎంపిపి రజిని భాయ్ కృష్ణా నాయక్, భవిత మండల సమైక్య అధ్య క్షురాలు సిహెచ్ రత్న మంజు, వైస్ ఎంపిపి జి.నరసింహారెడ్డి, టి.నాగ రాజు, ఎపిఎం సలీం బాబు పాల్గొన్నారు



బెల్లంకొండ మహిళా పోలీస్ టీమ్‌కు ప్రథమ స్థానం

ప్రజాశక్తి-బెల్లంకొండ

పల్నాడు జిల్లా ప్రథమ వార్షికోత్సవాల సందర్భంగా జరుగుతున్న వివిధ క్రీడలలో భాగంగా మొత్తము 13 టిమ్స్ లో 4 టిమ్స్ మీద ఆడి బెల్లంకొండ మహిళా పోలీస్ టీం త్రో బాల్ పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా త్రో బాల్ టీమ్‌ను మండల అధ్యక్షులు చెన్నప్పరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ అయినా రాధా రాణి, ఎమ్మార్వో, ఎంపీడీవో ఇతర మండల అధికారులు, పంచాయతి కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది అభినందించినారు. ఈ సందర్భంగా టీమ్ కెప్టెన్ మౌనిక మాట్లాడుతూ సమిష్టి కృషి ఫలితంగానే ఈ విజయం సాధించానమి చెప్పారు.

ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ గా బ్రహ్మాచారి

ప్రజాశక్తి-విజయపురిసౌత్



నాగార్జున సాగర్ డ్యాం, శ్రీశైలం, మిర్యాలగూడ పరిధిలోని పర్యవేక్షణకు (స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్) ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ గా కె.బ్రహ్మాచారి శుక్రవారం నియామక బాధ్యతలు చేపట్టారు.నాగార్జున సాగర్ ఎస్పీఎఫ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాగార్జున సాగర్ డ్యాం,శ్రీశైలం ప్రాజెక్టు,జలవిద్యుత్ కేంద్రాల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు అసిస్టెంట్ కమాండెంట్ పని చేసిన చంద్రశేఖర్ పాల్వంచకు బదిలీ అయ్యారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ కమాండెంట్ బ్రహ్మాచారికి సాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ భాస్కర్, జెన్కో ఆర్ ఐ నరేష్ లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

దోమలు వలన ప్రమాదకర వ్యాధులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



దోమలు వల్ల ప్రమాదకరమైన వ్యాధులొస్తా యని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని ఫణిదంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన అధికారి.. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండ కుండా చూసుకోవాలని, దోమతెరలు ఉపయోగించాలని సూచించారు.

'వందేభారత్'కు ట్రయిల్ రన్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



వందేభారత్ ఎక్స్ప్రెస్ రైలుకు ట్రయల్ రన్ నిర్వహించిన రైల్వే అధికారులు. సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు వందేభారత్ ఎక్స్ప్రెస్ .ను నడిపేందుకు రైల్వే అధికారులు నిర్ణయించారు. ఏప్రిల్ 8వ తేదీన సికింద్రాబాద్ లో ప్రారంభించేందుకు సన్నా హాలు చేస్తున్నారు. ఈక్రమంలో తిరుపతి నుండి సికిం ద్రాబాద్ వరకు వందేభారత్ ఎక్స్ప్రెస్ రైలు కు ట్రయల్ రన్ నిర్వహించారు. ట్రాక్ సామర్థ్యాన్ని పరీక్షించారు. తిరుపతి లో మధ్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ శుక్రవారం రాత్రి 8 గంటలకు సత్తెనపల్లి రైల్వేస్టేషన్ ను క్రాస్ చేసింది. ఏప్రియల్ 10 తేదీ నుండి రెగ్యులర్ గా ఎక్స్ప్రెస్ ను నడుపనున్నారు. మంగళవారం మినహా మిగిలిన అన్ని రోజుల్లో రైలు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

తండాలో భూమి రిజిస్ట్రేషన్‌పై వివాదం


తహశీల్దార్ కార్యాలయంలో ఘర్షణ

ప్రజాశక్తి-ఈపూరు

తండాలో భూమిని ఆన్‌లైన్‌లో నమోదుపై వివాదం తలెత్తింది. తాము భూమిని అమ్మలేదని తండా వాసులు చెబుతుండగా తాము కొనుగోలు చేశామని పట్టణ వాసులు అంటున్నారు. దీనిపై వివరాల ప్రకారం.. మండలంలోని బొమ్మరాజుపలల్లి తండా 14-2 సర్వే నంబరులోని భూక్యా హర్జానాయక్‌కు చెందిన 3.66 ఎకరాలను నరసరావుపేట పట్టణానికి చెందిన రంగరాజు 2008లో కొనుగోలు చేశానని, అదే భూమిని తాను 2019లో బి.శ్రీనివాసరావుకు విక్రయించానని చెబు తున్నారు. దీనికి సంబంధించి తమ వద్ద పత్రాలు ఉన్నా యని, ఆన్‌లైన్‌లో పేరు మార్చాలని శుక్రవారం తహ శీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్‌ను సంప్రదించారు. దీంతో ఈ విషయాన్ని హర్జానాయక్‌కు తహశీల్దార్ సమాచారం ఇచ్చారు. దీంతో హర్జానాయక్ కుమారుడు నాగేశ్వరరావు నాయక్, మరికొంతమంది తండా వాసులు అక్కడికి చేరుకున్నారు. తాము భూమిని ఎవరికీ విక్రయించలేదని, ఇప్పటికీ తామే సాగు చేస్తున్నామని చెప్పారు. తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి భూమి కాజేయాలని చూస్తున్నారంటూ ఘర్షణకు దిగారు. సమాచారం అందుకున్న ఎస్ఐ వి.వెంకట్రావు తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి ఘర్షణను నిలువరించారు. భూమిని కొనుగోలు చేశామని చెబుతున్న వారిని అక్కడి నుండి పంపించారు.

'బైపాస్ పూర్తి చేయకపోతే భారీ వాహనాలను రానివ్వం'

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

పట్టణంలోని బైపాస్ నిర్మాణం ఏప్రిల్ 14 లోగా పూర్తి చేయకపోతే 14 నుండి పట్టణంలోనికి భారీ వాహనాలను,లారీలను ఉదయం 8గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రానివ్వమని గురజాల శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యలయంలో నిర్వహించిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత అభివృద్ధిలో భాగంగా అద్దంకి-నార్కెట్ పల్లి హైవే నిర్మాణనాకి శ్రీకారం చుట్టారని,హైవే పూర్తి అయినప్పటికీ పిడుగురాళ్ళ వద్ద బైపాస్ నిర్మాణం ఆగిపోయిందని అన్నారు.అప్పుడు అధికారంలోకి వచ్చిన మాజీ శాసన సభ్యులు యరపతినేని సంబంధిత టోల్ ప్లాజా వారి వద్ద సుమారు రూ.3 కోట్లు తీసుకుని బైపాస్ నిర్మాణ విషయంలో అశ్రద్ధ చేశారని ఆరోపించారు. 2013 సంవత్సరంలో ఏర్పాటు చేసిన కాంట్రాక్ట్ కావడం వల్ల నేడు ఆ కాంట్రాక్ట్ విలువ పెరిగిపోయిందని, ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని రకాల అనుమతులు సంబంధిత కాంట్రాక్ట్ సంస్థకు అందించామని, వారు కూడా ఏప్రిల్ కల్లా పూర్తి చేసి ఇస్తామని తెలిపారు. ఏప్రిల్ 14 నాటికి బైపాస్ పూర్తి కాకపోతే అధికార పక్షంలో ఉన్న తామే ఉద్యమం చేపడతామని టోల్ ప్లాజా వద్ద రిలే నిరాహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు. .మున్సిపల్ కౌన్సిల్ అజెండాలో 10వ అంశంగా ఏర్పాటు చేశామని అందుకు కౌన్సిల్ సభ్యుల ఆమోదం తెలపాలని కోరారు. అజెండాలోని మిగిలిన 12 అంశాలను అధికారులు కౌన్సిల్ సభ్యులుకు చదివి వినిపించారు.పిడుగురాళ్ళ సంద్రీ మార్కెట్ వేలం,పలు అభివృద్ధి నిర్మాణాలు తదితర అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలియజేశారు.

ఏడుకొండలు మృతికి సిఐటియు నివాళి

ప్రజాశక్తి - వినుకొండ



బొల్లాపల్లి మండలం వడ్డేంగుంటకు చెందిన గొర్రెల , మేకల పెంపకందారుల సహకార యూనియన్ ఉమ్మడి గుంటూరు జిల్లా డైరెక్టర్ గాలం ఏడుకొండలు మృతదేహాన్ని ఆంధ్ర ప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట తిరుపతిరావు శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. గురువారం రాత్రి గుండెపోటుతో ఆయన మృతి చెందారు. ఏడుకొండలు కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు బై రగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ పెంపకందారుల అభి వృద్ధి కోసం, కాపర్లకు రుణాలు ఇ ప్పా ్వ ల ని ఏడుకొండలు కృషి చేశారని అన్నారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో సిఐ టియు జిల్లా కె.హను మంత్‌రెడ్డి బి.వెంకటేశ్వర్లు, శావల్యాపురం మండలం గొర్రెల, మేకల సంఘం అధ్యక్షులు కె.చిన కోటయ్య గ్రామ సంఘం నాయకులు జి.పిచ్చయ్య, టి.జ్యోతి, అమ్మ పాల్గొన్నారు.


సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు

మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాల్లో శుక్రవారం మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి. రవిశంకర రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.(విభిన్న ప్రతిభా వంతులు) దివ్యంగులు, ట్రాన్స్ జెండర్స్ మరియు వయోవద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నషాముక్త్ భారత అభియాన్ కార్యక్రమం అమలుపై సమీక్షించారు.

ఎమ్మెల్సీలకు సన్మానం

ప్రజాశక్తి-చిలకలూరిపేట



ఇటీవల మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకున్న తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవిరావు , భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి , శాసనసభ్యుల ఓటింగ్ ద్వారా ఎన్నికైన మండలి సభ్యురాలు పంచు మర్తి అనురాధను మాజీ మంత్రి ప్రత్తి పాటి పుల్లారావు శుక్రవారం సన్మానించారు.స్థానిక పండరీ పురంలోని టిడిపి కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఉద్యోగ విరమణ పొందిన హోం గార్డులకు సన్మానం

ప్రజాశక్తి-నరసరావుపేట



నలభై ఏళ్ల పాటు నీతి నిజాయితీతో అంకితభావంతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన నరసరావుపేట డిఎస్పీ కార్యా లయంలో విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ రెడ్డి, తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావులను జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జి.బిందు మాధవ్ ఐపిఎస్, హోంగార్డు ఆర్.ఐ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి
- మేడికొండూరులో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ బి.వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆస్పత్రి సిబ్బంది విధులలో నిర్లక్ష్య వహించరాదని హెచ్చరించారు. ఆసుపత్రి అభివృద్ధికి రూ. 25 లక్షల నిధులతో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. సంబంధించిన ఇంజనీరును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లోపల గోడలకు అక్కడక్కడ బూజు ఉండడంతో గోడలు శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను సూచించారు. అదే విధంగా ఆసుపత్రి ప్రధాన ద్వార బంధం పాతగా ఉండటంతో అది ఎందుకు మార్చలేదని అడిగారు. గోడలకు వేసిన రంగులు పెచ్చులు ఉడడంతో అతి తక్కువ కాలంలోనే ఎందుకు పెచ్చులూడుతున్నాయని గుత్తేదారులను ప్రశ్నించారు.


మేడికొండూరు పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

అదేవిధంగా మేడికొండూరులోని ఎస్సీ కాలనీలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కాలనీ వాళ్ల అక్కడకు చేరుకొని అంగనవాడి కేంద్రంలో కొందరు వ్యక్తులు రాత్రి అయితే మద్యం సేవించి, పేకాట ఆడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాంటివి జరగకుండా చర్యలు చేపట్టాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. శ్రావణ్ బాబు, గుంటూరు ఆర్‌డిఓ ప్రభాకర్ రెడ్డి, మేడికొండూరు తహాశీల్దార్ జి. కరుణకుమార్, యుపిఆర్‌డి పెద్దింటి రవికుమార్, పలు శాఖల అధికారులు, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రాతూరులో రక్త గ్రూపు పరీక్షలు చేస్తున్న కెఎల్ యు విద్యార్థులు

ఇంటింటికి రక్త వర్గ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూపు తెలుసుకొని ఉండటం వలన అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాలేజీ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ జి. చక్రవర్తి సూచించారు. శుక్రవారం ప్రాతూరులో ఫార్మసీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్. సుప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి బి. సుబ్బారెడ్డి, అధ్యాపకులు డాక్టర్ నరేష్, డాక్టర్ నరేంద్ర పాల్గొన్నారు. అదేవిధంగా గుండిమెడలో సిఎస్ఐటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రస్తుత వ్యవసాయ పంటల సాగు విధానం, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏ విధంగా పంట సాగు చేయాలో రైతులకు అవగాహన కల్పించినట్లు సిఎస్ఐటి విభాగాధిపతి డాక్టర్ కె. అమరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్ కె. శ్రీకాంత్, అధ్యాపకులు పి. విక్రమ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అంజలీ దేవి, విజయ్‌కృష్ణలు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలలో పాల్గొన్న వాలంటీర్లను వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్ధసారధివర్మ, వివిధ విభాగాధిపతులు అభినందించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంకో-ఆర్డినేటర్ పి. శ్రీకాంత్ రెడ్డిలు, సమన్వయకర్తలు పి. సురేష్, జి.చంద్రశేఖర్‌లు, తదితరులు పాల్గొన్నారు.


ఇదేం కర్మ ప్లకార్డులను చూపుతున్న టిడిపి నాయకులు

పాములు,తేళ్లు సంచరిస్తున్నాయ్..!

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 5వ వార్డు ప్యారీ కంపెనీ కాలనీ ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి విద్యుత్ సరిగా లేక పోవడంతో పరిసర ప్రాంతాల్లో పాములు,తేళ్లు సంచరిస్తున్నాయని తెలిపారన్నారు. తాగునీరు అందడం లేదని, సరైన గృహాలు లేవని తదితర సమస్యలను వెలుబుచ్చారని తెలిపారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ మీ సమస్యలను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు దృష్టికి తీసుకెళ్తామని మీకు తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పొనుగుపాడులో 'గడపగడపకు'

ప్రజాశక్తి-ఫిరంగిపురం: మండలంలోని పొనుగుపాడులో శుక్రవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు పార్టీ నాయకులు ,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మసీదు నిర్మాణానికి నారా లోకేష్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి-తాడేపల్లి పట్టణంలోని 18వ వార్డు పోలకంపాడులో నూతనంగా నిర్మిస్తున్న మసీదు నిర్మాణానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఒక లక్ష వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మసీదు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కొన్ని రోజుల క్రితం మసీదు కమిటీ సభ్యులు నారా లోకేష్‌కు అర్జీ పెట్టగా స్పందించిన లోకేష్ వెంటనే మసీదు నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని టిడిపి నాయకులు శుక్రవారం అందచేశారు. మసీదు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేసినందుకు మసీదు నిర్మాణ


ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న టిడిపి నాయకులు

కమిటీ సభ్యులు, ముస్లీం పెద్దలు నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ , ప్రధాన కార్యదర్శి దారదాసు, సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య,తెలుగు యువత పట్టణ ఉపాధ్యక్షుడు మహమ్మద్ బాషా, షేక్.సుభానిలు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలే వైసిపిని గెలిపిస్తాయి

ఎమ్మెల్యే సుచరిత

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

దేశంలో ఏ రాష్ట్రంలోనూ ప్రవేశ పెట్టని అభివృద్ధి పథకాలను మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకుంటున్న జగనన్నను రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. శుక్రవారం పత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఖాసీం పీరా ఆధ్వర్యంలో జిల్లా సాంస్కృతిక విభాగం చైర్మన్ చెరుకూరి సాంబశివరావు అధ్యక్షతన పెదనందిపాడులో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమంలో సుచరిత మాట్లాడుతూ పెదనందిపాడు మండలంలో 720 డ్వాక్రా గ్రూపులకు చెందిన 6826 మంది మహిళలకు రూ.5,13,51000 లను మూడో విడత డ్వాక్రా గ్రూపుల వారికి ఆసరాగా విడుదల చేశారాని చెక్కును అందజేశారు. అనంతరం మండలంలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైన కట్రపాడు సర్పంచ్ కొమ్మినేని అనంత దుర్గాప్రసాద్‌ను సత్కరించారు. మిగతా గ్రామాల సర్పంచులు కూడా వారిని స్ఫూర్తిగా తీసుకొని తమ గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం ఏపీఎం సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళలు సుచరితను ఘనంగా సత్కరించారు. జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తొలుత పెదనందిపాడులో గడపగడపకు మన ప్రభుత్వం గ్రాంట్ నిధులనుండి రూ.13 లక్షలతో నిర్మించనున్న మైనారిటీ కమ్యూనిటీ హాలుకు , రూ. 7 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. అంతకుముందు మండలంలోని కట్రపాడు వెళ్లి రూ.72 లక్షలతో నిర్మించనున్న రైతు భరోసా, డిజిటల్ లైబ్రరీ, వైయస్సార్ క్లినిక్ భవనాలకు శంకుస్థాపన చేశారు. రూ. 65 లక్షలతో నిర్మించిన జలజీవన్ నీటి సరఫరా కేంద్రాన్ని, మరో రూ.10 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు .ఈ కార్యక్రమాలలో ఎంపిపి ఎఫ్సిబా ,ఉప ఎంపీపీలు షేక్ ఖాసింబి, కమ్మ సాంబ శివరావు, ఏబి పాలెం సొసైటీ చైర్మన్ కూరేటి భూషయ్య, ఇంచార్జ్ ఎంపీడీవో సాయి లీల, ఎంపీటీసీ మాలతి, సర్పంచ్ పద్మారావు, కార్యదర్శి శ్రీనివాసరావు డ్వాక్రా గ్రూపుల మహిళలు పాల్గొన్నారు.

లబ్దిదారులకు వైఎస్సార్ ఆసరా పంపిణీ

తెనాలి: పట్టణంలోని 23వ వార్డులో వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. 21, 22,23,24 వార్డుల లబ్దిదారులకు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొని చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 1917 మంది లబ్దిదారులకు రూ.1.92కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు చెప్పారు. పురపాలక సంఘ పరిధిలో మొత్తం14656 గ్రూపులకు సంబందించి మూడవ విడత ఆసరా పంపిణీలో రూ.11.97 కోట్ల లబ్ది చేకూరిందన్నారు. ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం, కౌన్సిలర్లు షేక్ మహబూబ్ బాషా, తోక శిరీష, పెదలంక లక్ష్మీలావణ్య, అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు, మెప్మా సిఎంఎవో మాధవరావు, అరుణ, ఆర్పీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.


పెదనందిపాడులో చెక్కు విడుదల చేస్తున్న మాజీమంత్రి సుచరిత


తెనాలిలో చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్


బీరువాను అందజేస్తున్న కోటకొండ నరసింహారావు

బీరువా బహూకరణ

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : మండల పరిధిలోని జడవల్లిలో మండల ప్రజాపరిషత్ ప్రధానోపాధ్యాయులు కోటకొండ నరసింహారావు వారి తల్లిదండ్రులు కొటకొండ. కోటం దాసు , వెంకటరత్నంల జ్ఞాపకార్థంగా రూ.15వేలు విలువచేసే బీరువాను స్థానిక మండల ఎడ్యుకేషన్ ఆఫీసులో బహుకరించారు. నరసింహరావు తల్లిదండ్రులపై ఉన్న ప్రేమకు దాతృత్వాన్ని కొనియాడుతూ విద్యాశాఖ అధికారి ఆర్.శోభ చంద్ కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో 1981-82 పది బ్యాచ్ జక్కా శ్రీనివాసరావు, మైకెల్, ఉపాధ్యా యులు ఎం వెంకటేశ్వర్లు , ఖుద్దుస్ సిఆర్‌పి దాసు, యంఆర్‌సి సిబంది పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆళ్లకు ఆహ్వానం


ఆళ్ళ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-తెనాలి: పట్టణానికి చెందిన కవి, రచయిత ఆళ్ళ నాగేశ్వరరావుకు ఏప్రిల్ 9,10 తేదీల్లో తిరుపతిలో నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. అంతర్జాతీయ సాహితీ, సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక 48 గంటల పాటు తిరుపతి మహతి ఆడటోరియంలో సాహితీ బ్రహ్మోత్సవాలు నిర్వహించనుంది. ప్రోగ్రాం కన్వీనర్ గుత్తా హరిసర్వోత్తమరావు, ప్రోగ్రాం ఆర్గనైజర్ కొల్లి రమావతి నుంచి శుక్రవారం ఆహ్వానం అందుకున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. గత కొన్నేళ్లుగా సాహితీ రంగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు.

చేనేత భవన్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మంగళగిరి: నగరంలోని పాత బస్టాండ్ సెంటర్‌లోని ప్రగడ కోటయ్య చేనేత ప్రాంగణం వద్ద నిర్మాణం జరుగుతున్న డాక్టర్ వైఎస్ఆర్ చేనేత భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలిసి చేనేత భవన్ 4వ అంతస్తు శ్లాబ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 7వ తేదీ అంతర్జాతీయ చేనేత దినోత్సవం నాటికి ప్రారంభోత్సవం చేసుకోవడానికి నిర్మాణ పనులు పూర్తి చేయాలని కార్పోరేషన్ అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లక్ష్మణరావు


పి. లక్ష్మణరావు

ప్రజాశక్తి-మంగళగిరి: టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంగళగిరికి చెందిన పొట్లాబత్తుని లక్ష్మణరావు శుక్రవారం నియమి తులయ్యారు. లక్ష్మణరావు నియామకంపై నియోజకవర్గ టిడిపి వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్ధయ్య హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. వామపక్ష భావజాల కుటుంబ నేపథ్యం గల లక్ష్మణరావు నాటకరంగ కళాకారుడిగా పేరొందారు. విశ్వశాంతి కళాపరిషత్ కన్వీనర్‌గా ఉన్న లక్ష్మణరావు తన తండ్రి వెంకటేశ్వరరావు పేరిట కళానిలయం ఏర్పాటుచేసి సాంస్కృతిక, సామాజిక, కళారంగాల సంబంధిత కార్యక్రమాలను ప్రోత్స హించడంతోపాటు ఆర్థిక సహకారం కూడా అందిస్తున్నారు. లక్ష్మణరావు నియామకంపై టీడీపీ నాయకులు, మంగళగిరి సాహితికళావేదిక కన్వీనర్ జి. ధనుంజయరావు, కళాకారులు ఎస్. భూపతి, తాతారావులు హర్షం వ్యక్తం చేశారు.

బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్

ప్రజాశక్తి-గుంటూరు



గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా చెరువు శ్రీనివాస్ శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. తొలుత ఆయన నగర కమిషనర్ కీర్తి చేకూరిని మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ లెటర్ అందించారు.శ్రీనివాస్ నరసాపూర్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా వచ్చారు.

టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి : డిఇఒ శైలజ

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఈనెల 3వ తేదీ నుండి 18వ తేదీ వరకూ నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ తెలిపారు. శుక్రవారం డిఇఒ శైలజ, డిప్యూటీ డిఇఒ సుధాకర్‌రెడ్డి తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 138 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని, 27,714 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. వీరిలో 1376 మంది ప్రైవేటు/ఒకసారి ఫెయిల్ అయిన విద్యార్థులుంటారన్నారు. ఉదయం 8.45 గంటల నుండి పరీక్షా కేంద్రాలోకి అనుమతిస్తారని, 9.30 గంటల తర్వాత అనుమతి ఉండదన్నారు. పరీక్షా కేంద్రంలోకి పెన్ను, ప్యాడ్, హాల్‌టిక్కెట్ తప్ప ఇతర వస్తువుల తీసుకురాకూడదన్నారు. విద్యార్థుల వివరాలతో కూడిన బార్ కోడింగ్‌తో కూడిన ఓఎంఆర్ షీట్లను ఇస్తారని, అందులో వివరాలు సరిచూసుకోవాలని, తప్పులు ఉంటే ఇన్విలేటర్‌తో తిరిగి ఇచ్చి మార్చుకోవాలన్నారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్‌ను నియంత్రించటానికి సీరియల్ నంబర్ ముద్రించిన ప్రశ్నాపత్రం అందచేస్తున్నట్లు చెప్పారు. హాల్‌టిక్కెట్ చూపిస్తే ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుందని తెలియజేశారు. పరీక్షల పర్యవేక్షణకు 5 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, 12 సిట్టింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశామని, 1400 మంది ఇన్విలేటర్లను నియమించినట్లు చెప్పారు. పరీక్ష డ్యూటీలు ఉన్న ఉపాధ్యాయుల్ని ప్రధానోపాధ్యాయులు పాఠశాల విధుల నుండి రిలీవ్ చేయాలని, లేనిఎడల చర్యలు ఉంటాయని స్పష్టం చేశామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ కె.వెంకటరెడ్డి, ఉర్దూ డిఐ ఎండి.ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఇఒ శైలజ, తదితరులు

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా చాగంటి

ప్రజాశక్తి - వినుకొండ : వినుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం ముగిసాయి. అసోసియేషన్ అధ్యక్షులుగా చాగంటి వీరాంజనేయ చౌదరి 16 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా మారెళ్ళ సీతా రామాంజనేయులు ఐదు ఓట్ల మెజారిటీతో, కార్యదర్శిగా కొత్తకోట హనుమంతరావు 13 ఓట్ల మెజారి టీతో సహాయ కార్యదర్శిగా, పివి రమణారెడ్డి తొమ్మిది ఓట్ల మెజారిటీతో, ట్రెజరర్‌గా, కాకాని నాగేశ్వరావు ఐదు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గెలుపొందిన కార్యవర్గాన్ని పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందించారు. ఎన్నికల అధికారులుగా యన మదల శ్రీనివాసరావు, గాలి నాగరాజు, దుళ్ల నాగరాజులు వ్యవహరించారు.





ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న కాలేజి ఛైర్మన్ జూపూడి రంగరాజు, ఇండియన్ హెల్త్‌కేర్ ప్రతినిధులు

హిందూ ఫార్మసీలో జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో చెన్నైకి చెందిన ఇండియన్ హెల్త్‌కేర్ సంస్థ నిర్వహించిన మెడికల్ కోడింగ్, మెడికల్ బిల్లింగ్ జాబ్ మేళాకు విశేష స్పందన లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలియచేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అధ్యక్షతన అభ్యర్థులకు నిర్వహించిన అవగాహన సభలో ఇండియన్ హెల్త్ కేర్ సిఇఒ జె.శ్రీధర్, హెచ్ఆర్.మేనేజర్‌లు అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ ఇంటర్వ్యూలలో మొత్తం 144 మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో 120 మంది విద్యార్థులు గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత సాధించారన్నారు. ఫైనల్ ఇంటర్వ్యూ ఏప్రిల్‌లో జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ హెల్త్ కేర్, హిందూ కాలేజీ ఆఫ్ ఫార్మసీ మధ్య అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ జూపుడి రంగరాజు, డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ఫార్మా.డి డైరెక్టర్ పి.సీతారామయ్య, ప్లేస్‌మెంట్ సెల్‌కోఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మశ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కె.రామలింగేశ్వరరావు, శర్మాస్‌శ్రీ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాకు శాస్త్రవేత్తలతో ఏరువాక కేంద్రం ఏర్పాటు

పంటనష్టం అంచనాలు వెంటనే ఇవ్వండి : డిఎఒ ఐ మురళి

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లాలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో ఏరువాక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని జిల్లా వ్యవసాయాధికారి ఐ మురళి తెలిపారు. శుక్రవారం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో సలహా మండలి అధ్యక్షులు కుర్రి మార్కొండారెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఎఒ మాట్లాడుతు పల్నాడు జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు రైతుల వివరాలు సేకరించి నష్టపరిహారం కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపే కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. అకాల వర్షాలు దెబ్బతిన్న వరి, మొక్కజొన్న, మిర్చి తదితర పంటల్ని గ్రామాల వారీగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంట నష్టం అంచనా వేయాలన్నారు. ఇప్పటికే కొంత విస్తీర్ణంలో పంట నష్టం వివరాలు సేకరించి గ్రామాలలో సామాజిక తనిఖీ అనంతరం నష్టపరిహారం కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. పల్నాడు జిల్లా డిఆర్‌ఓ మాట్లాడుతూ ప్రతినెలా సమావేశంలో గుర్తించి చర్చించిన సమస్యలను తర్వాత సమావేశం నాటికి పరిష్కరించాలన్నారు. జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కె.ఎస్. ఎం. రెడ్డి మాట్లాడుతూ జూలై నుండి రైతులకు టార్పాలిన్, మరియు స్ప్రేయర్లు తదితర వ్యవసాయ పరికరాలను రాయితీపై అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఆర్‌బికెలో కియోస్ యాప్ ద్వారానే ఎరువులు విత్తనాలు మరియు పురుగు మందుల అమ్మకం జరపాలని కోరారు. పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక ఉత్పత్తులు సాధించేలా ఆర్‌బికె సిబ్బందిని ఆదేశించారు. వేసవికాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా మట్టి నమూనాలను సేకరించి పరీక్షించిన మట్టి నమూనా పరీక్ష ఫలితాలకు సంబంధించిన కార్డులను రైతులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లడుతున్న అధికారులు

వీధి కుక్కల నియంత్రణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో వీధి కుక్కల నియంత్రణకు నగరపాలక సంస్థ పటిష్ట చర్యలు తీసుకుంటుందని, వార్డు సచివాలయం వారీగా వీధి కుక్కలకు ఏబిసి, రేబిస్ వ్యాక్సిన్ వేయడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. శుక్రవారం ఏటుకూరు రోడ్డులో జిఎంసి యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ (ఎబిసి)ని మేయర్, కమిషనర్ ప్రారంభించారు. ఏబిసి సెంటర్‌లో ఆపరేషన్ థియేటర్, సర్జరీ అనంతరం కుక్కలను ఉంచే హాల్స్, పరిసరాలను మేయర్, కమిషనర్ పరిశీలించి, సెంటర్‌లో సిసి కెమెరాలు, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. మేయర్ మాట్లాడుతూ వీధి కుక్కల వల్ల ప్రజల ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకొని రేబిస్ వ్యాక్సిన్ చేయించేలా ఏబిసి సెంటర్‌ను ఆధునీకరించామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఆధునీకరించిన ఏ.బి.సి. సెంటర్ లో ప్రతి రోజు షుమారు 50 కుక్కలకు సర్జరీలు చేయడానికి వీలు ఉందన్నారు. నగరంలో ప్రతి సచివాలయం పరిదిలో వీధి కుక్కలను గుర్తించి, వాటికి తప్పనిసరిగా ఏబిసి, యాంటి ర్యాబీస్ వ్యాక్సిన్ చేయించాలని, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిఎంఓహెచ్. డాక్టర్ విజయ లక్ష్మీ, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, డిఈఈ. హనీఫ్, ఏఈ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఏటుకూరు రోడ్డులో జిఎంసి యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన మేయర్, కమిషనర్





ప్రతిజ్ఞ చేయిస్తున్న మేయర్, కమిషనర్

మెరుగైన ర్యాంకు కోసం కృషి..

స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో గుంటూరు నగరానికి మెరుగైన ర్యాంక్ వచ్చేలా ప్రజల భాగస్వామ్యంతో నగరపాలక సంస్థ కషి చేస్తుందని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం నుండి స్వచ్ఛతా మాషల్ మార్చ్ ర్యాలీని మేయర్, కమిషనర్‌ప్రారంభించారు. తొలుత స్టేడియంలో వ్యర్థాల విభజన, హోం కంపోస్ట్, ప్లాస్టిక్ వ్యర్థాలు ఇస్తే వర్మి కంపోస్ట్ ఇవ్వడం, హోటల్స్, కళ్యాణ మండపాలలో జీరో వేస్ట్ విదానంపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని మేయర్, కమిషనర్లు పరిశీలించి, నగరంలో అమలు చేయు విధానంపై ప్రజారోగ్య అధికారులకు, కార్యదర్శులకు తగు సూచనలు చేశారు. నగర ప్రజలు ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తడి పొడి, ప్రమాదకర వ్యర్థాలను విభజించి డస్ట్‌బిన్లలో వేసి అందించాలన్నారు. అనంతరం మేయర్, కమిషనర్లు ర్యాలీలో పాల్గొని, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.

ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్ష..

గుంటూరు నగరంలో చేపట్టిన అభివద్ధి పనులు వేగవంతంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ చాంబర్‌లో నగరంలో అభివద్ధి పనుల వేగవంతంపై నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏ.ఈ.ల వారిగా తమ పరిధిలో త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని, ఏఈలు సచివాలయ ఎమినిటి కార్యదర్శుల ద్వారా తమ పరిధిలో త్రాగునీటి సరఫరాపై సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. నిర్మాణ దశలో ఉన్నరెండు వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో ఎస్.ఈ. భాస్కర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యం

ప్రజాశక్తి-గుంటూరు :ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యమని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా మేనేజర్ టి.క్రిష్ణవేణి అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగం, యువ జన సర్వీసుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'పోషన్ పక్వాడా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని 'న్యూట్రిషన్ ఫర్ ఆల్ టుగెదర్ టువర్డ్స్ ఏ హెల్తీ ఇండియా ' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులందరూ సమతుల్యమైన ఆహారాన్నే తీసుకోవాలన్నారు. అప్పుడే మన మెదడు సక్రమంగా పనిచేయడంతో పాటు మంచి ఆలోచనలతో చురుకుగా ఉంటారన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, ప్రొటీన్లు, కాల్షియం ఎక్కువగా ఉన్న పదార్థాలనే వినియోగించాలన్నారు. రాగులు, జొన్నలు, సజ్జలు, అరికెలు వంటి చిరుధాన్యాలను ప్రతి రోజు ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ సౌమ్య, దిశా లాయర్ ఏ.విజయలక్ష్మి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫుడ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



కనిపించుట లేదు

ఈ ఫొటోలోని వ్యక్తులు కనిపించుటలేదు. ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.

9912334097